ఈ వారం శృంగార కథ

# కోరిక-అవసరం

గ్రాహమ్ గ్రీన్ నవల ''ది కమేడియన్స్'' ముగించి బద్ధకంగా ఒళ్ళు విరుచుకున్నాడు కామేశం. భార్యా వియోగం అనుభవిస్తూ వారం రోజులయింది. ప్రత్యక్షంగా పొందే సుఖం కంటే గతంలో పొందిన సుఖాల్ని నెమరు వేసుకోవడంలో సుఖం ఉందని నమ్మేవాడు కాబట్టే వారం రోజుల్ని సుఖంగానే గడిపేశాడు కామేశం. సాయంత్రం ఆరవుతోంది. ఆకాశం నిండా మేఘాలు కామేశంలో కోరికల మేఘాలు. వర్షానికి మనిషి కోరికకు మధ్య ముడి వుందని భావిస్తాడు కామేశం.

''ఏవండీ! వర్షం వచ్చేట్లుంది. సినిమా ప్రోగ్రామ్ కాన్సిల్ చేసి ఇంట్లోనే ఉండిపోదాం. ఇవిగో వేడవేడి పకోడీలు, స్పెషన్ టీ'' కామేశం భార్య సుజాత సూచన.

''సుజీ! వర్షానికీ, కోరికకు ముడిపడి వుందని నువ్వు కూడా నమ్ముతావా?'' సుజాత జడవేసు కుందుకు ముందుగా తన నీలి కురులను వీపుపై పరిచిన వైనానికి మనసులోతుల్లోంచి కలుగుతున్న కోరికల తలపులో మెరుస్తుంటే ఆ కురులలో తన మోమును దాచుకుంటూ అడిగాడు కామేశం.

''అబ్బ! మీ చేష్టలకు జుట్టు చిక్కులు పడి నన్ను ఇక్కట్లు పాల్జేస్తుంది కాని ఆ ముఖాన్నిన్ని తీయండి'' అని రెండుచేతులు ఎత్తి ఆ కురులను ముడివేసుకుంది.

కామేశం అభిప్రాయం ప్రకారం అది మోస్ట్ సెక్సీజస్చర్, మగాడ్ని రెచ్చగొట్టే కవ్వింపు చర్య. అదుపుకోల్పోయి, భార్యను బలంగా కౌగలించుకున్నాడు. సుజాత ఉద్దేశం నేరవేరింది. ఇంట్లోనే సరస శృంగార రస కేళిలో మునిగిపోయారు నవ దంపతులు. చాలామంది స్త్రీలలా సుజాత పాసివ్ పార్ట్నర్ కాదని పెళ్ళయిన వారం రోజులలోనే తెలుసుకున్నాడు తన అదృష్టానికి మురిసిపోయాడు కామేశం.

''సుజీ! ఈ కళ నెలా నీ స్వంతం చేసుకున్నావు?'' ఆమె మెడ వెనుకభాగం నుంచి జడను తొలగించి అక్కడ నాలుకతో ఆమెను చక్కలిగిలి పెడుతూ అడిగాడు కామేశం.

''కాలేజీలో తెలుగు మాస్టారి ప్రబంధబోధనా స్వంత ఊహ. శరీరపు డిమాండ్లు అన్నీ వెరసి నా సెక్సు విజ్ఞానం, కామేశం వీపును రాస్తూ అతని ముఖంలో వస్తున్న మార్పుని గమనిస్తూ అంది సుజాత.

''ప్రేమ వన్ వే ట్రాఫిక్ అయితే జీవితం చప్పగా ఉంటుంది. నేనదృష్టవంతుణ్ణి సుజీ!'' ఆమెను కౌగిలిలో బిగిస్తూ అన్నాడు కామేశం. గడియారం కొడుతున్న గంటలకు ప్రస్తుతానికి వచ్చాడు కామేశం.

చిన్నగా మొదలయింది వర్షం. కిటికిలోంచి చూస్తున్న కామేశా?కి కోరిక చేస్తున్న అలజడి కంగారు పుట్టిస్తోంది.

''ఏవండీ! ఇక్కడ పిలవద్దు. ఈ ఒక్కరోజుకీ ఓర్చుకోండి. రేపు తెల్లారి మనింటికి వెళ్ళిన తర్వాత మనదే రాజ్యం, మన ఇష్టం'' పెళ్ళికి మట్టాలింటికి వెళ్ళినప్పుడు సుజాత బోధన. పట్టుచీరలో, తలంటిన నీలికురులతో తెల్లటి మల్లెలతో, అందమే మూర్తిభవించినట్టున్న సుజాత. ఏకాంతం చూసుకుని ఆమెను కౌగలించి ముద్దులు కురిపించిగాని వదల్లేదు కామేశం.

వీధి తలుపు ఎవరో తడుతున్నట్టు వినిపించి ప్రస్తుతంలోకి వచ్చేదు కామేశం. వర్షం తీవ్రమవడం కిటికీలోంచి చూసి ''ఈ సమయమప్పుదు ఎవరా?'' అనుకుంటూ వచ్చి తలుపుతీసాడు.

ఎదురుగా కాంచన. సుజాత స్నేహితురాలు పూర్తిగా తడిసిపోయింది. మూడు పదులు దాటి పెళ్ళయి ఆరేళ్ళయినా శరీరంలో బింకం సడలలేదు. తడిసిన చీరలోంచి మగాడ్ని మృగాన్నిచెసె ఒంపులు, ఎత్తుపల్లాలు, స్పష్టంగా అగుపి న్నాయి. కొన్ని క్షణాలు ఊపిరి తీయడం మర్చిపోయి ఆమెనే చూస్తూ నిలబడిపోయి న కామేశం తేరుకుని ఆమెను లోనికి ఆహ్వానించాడు.

''పెళ్ళయి కొన్నేళ్ళయినా తినేస్తున్నట్లు ఏవిటండీ ఆ చూపు?'' పై చెంగుతో ముఖం తుడుచుకుంటూ అడిగింది కాంచన.

గమ్మునున్నాడు... ఎన్నాళ్ళుగానో ఆమె తెలిసినదే అయినా ఎదుటపడి ఆమెతో మాట్లాడ్డం ఇదే మొదటిసారి.

''ఉండండి! టవల్ ఇస్తాను తుడుచుకుని ఆ బీరువాలో సుజాత బట్టల న్నాయి. బాగా తడిసిపోయారు. మార్చుకోండి బట్టలు'' గుండె చేస్తున్న శబ్దం చెవుల్లో మ్రోగుతుంటే తడబడుతూనే టవలందించాడు.

నీతులు వల్లించడం సులభం, వాస్తవంలో వాటిని అనుసరించడం ఎంతకష్టమో అనుభవానికొస్తోంది కామేశానికి. హాలులోంచి గదిలోకి చూస్తూ ఆమె ప్రతిచర్యను గమనిస్తున్నాడు. ఆమె పుష్టయిన శరీరంలో కనిపిస్తున్న వక్షోజాలు, పిరుదులు. జాకెట్టు తీయడానికి ఎత్తయిన చేతులతో ఆమె నిలబడిన భంగిమ అతనిలో కామాన్ని పూర్తిగా ఆవిష్కరించింది. తలనీలాలను బలంగా టవల్ తో తుడుచు కుంటున్నప్పుడు ఆమె స్థనాల కదలిక అతన్ని పట్టుతప్పేట్టు చేసింది. ఆమెను ఒడిసి పట్టుకుని మంచమ్మీదకు తీసుకుపోయాడు. కాలం ఆగిపోయినట్లయింది. కోరిక విజృంభించింది. ఆమె అతడై అతడామె అయినట్లు ఇద్దరూ ఒకటైపోయారు. ఆనందసంద్రంలో ఓలలాడేరు.

ఆలింగం, అలసట అతను నిద్రలోకి జారుకునేట్టు చేసాయి.

''ఏవండీ! వేడి కాఫీ త్రాగండి'' అంటూ కాంచన అతన్ని లేపింది. ఏదో తప్పుచేసినట్టు తలవంచుకుని కాఫీకప్పు అందుకున్నాడు.

వర్షం తగ్గింది.

''నేను మళ్ళీ వచ్చినప్పుడు ఈ బట్టలు సుజాతకిచ్చేసి, నా బట్టలు తీసుకెళ్తా, గుడ్ నైట్'' ముఖంలో చిరునవ్వుని పూయించి వెళ్ళిపోయింది కాంచన.

అనుభవించిన సుఖాల్ని నెమరువేసుకునే అలవాటున్న కామేశం కాంచన నించి అందుకున్న స్వర్గసుఖాల్ని మాత్రం గుర్తుకు తెచ్చుకునే ప్రయత్నం చెయ్యలేదు. అదో పీడకలగా భావించి మరచిపోవాలని నిశ్చయించుకున్నాడు.

''నేను ఊరినుంచి వచ్చిన దగ్గరనుంచి చూస్తున్నా చాలా డల్ గా వున్నారు. నా మీద కోపమొచ్చిందా?'' సుజాత ప్రశ్నకు తల ఎత్తి ఆమె ముఖంలోకి చూస్తు కొన్నిక్షణాలు నిశ్శబ్దంగా ఉండిపోయాడు కామేశం.

''నాన్నా! నా నోట్ బుక్ను చెల్లి తీసేసుకుంది చూడు నాన్నా, ఇమ్మంటే ఇవ్వడం లేదు'' కొడుకు రవి చెల్లి మీద చేసిన కంప్లయింట్.

''నీకు వేరే కొంటాలేరా రవీ!''


''రెండు కొనాలి, సరేనా?''

"సరేరా!"

"మనసు బాగులేదు సుజీ!" సుజాతడిగిన ప్రశ్నకు బదులిచ్చేడు కామేశం. ఏం చెప్పాల్లో ఎలా చెప్పాలో తెలియక చెప్పిన సమాధానమిది.

సుజాతకు అతనిలోని మగాడ్ని మంచివాణ్ణి కూడా తెలుసు అందుకే ఆమె కంగారు పడలేదు.

"అలా రామక్రిష్ణా బీచ్ దాకా వెళ్ళొద్దాం. చీర మార్చుకొస్తాను. మీరు రడీకండి. పిల్లలు చదువుకుంటారు. మనం వెళ్ళి గంటలో తిరిగివద్దాం." అయిష్టంగానే లేచి నిల్చున్నాడు. ఎంత మరచి పోదామని అనుకున్నా, కాంచనతో తమ గడిపిన కాలాన్ని



మరిచి పోలేకుండా ఉన్నాడు కామేశం. భార్యకు చేపితే బరువు దించుకున్నట్టవుతుంది. కాని ఆమె మనసు గాయపడదా, తనంటే ఉన్న గౌరవం మమతాభిమానాలు చెరిగిపోవా అన్న సందేహం అతన్ని బాధిస్తోంది. తప్పుచేసి పశ్చాత్తాప పడుతున్నా, చేసిన తప్పు అతని మనసులో సృష్టించిన కల్లోలం అతన్ని పట్టి పీడిస్తోంది.

"ఏవిటండీ, ఈ చీర బ్లౌజ్, బ్రా నావికావే ఇక్కడికెలా వచ్చాయ్??"

సుజాత మాటలకు ప్రక్కన బాంబు పేలినట్టయింది కామేశానికి. తన పాపం పండింది, నిజం చెప్పక తప్పదనిపించింది.

ఇంతలోనే వీధితలుపు తడుతున్న శబ్దమయితే వెళ్ళి వీధి తలుపులు తెరిచేదు ఎదురుగా కాంచన.

లోపలకు వచ్చి సుజాత చేతిలోని బట్టల్ని చూసింది.

'అవి నావేనే సుజాత! మొన్న సాయంత్రం వర్షంలో తడిసి ఇవిగో నీ బట్టలతో బయటపడ్డాను. నీవి నువ్వు తీసుకో!''

విషయం బోధపడింది సుజాతకు. సుజాత, కాంచన ఒకర్నొకరు చూసి నవ్వుకున్నారు.

ఇదే అదనుకొని కామేశం బట్టలేసుకుని, "అలా బీచ్ కి వెళ్ళొస్తాను" అని చెప్పి బయటకు వెళ్ళిపోయాడు. అలా వెళ్ళినవాడు స్నేహితుడు వాసుతో ఫస్టుషో సినిమా చూసి పదిగంటలకొచ్చాడు ఇంటికి.

"ఏ సినిమాకి వెళ్ళారండీ, నన్ను వదిలేసి?" నవ్వుతూ అడిగింది సుజాత అతనికి లుంగీ అందిస్తూ.

"అంకుశం" చాలా ముభావంగా అన్నాడు కామేశం. అతన్ని చుట్టేసింది సుజాత.

"ఎంత వెర్రివాళ్ళండి కాంచన చెప్పింది. ఆమె కడుపు పండాలని ఇద్దరం ఆ ఏడుకొండల వాడికి మొక్కుకున్నాం" అతని భుజాన్ని తన పెదాలతో రాస్తూ అంది సుజాత.

"అంటే నీకు........"

"తెలుసండీ! స్త్రీకి తల్లి అవ్వాలనే కోరికను మించిన కోరిక ఉండదండీ! దాని భర్త ఆమెను తల్లిని చేయలేడని తెలిసిన దగ్గర్నుంచి దాని మనసు బాధతో నిండిపోయింది. ఈ ఉపాయం చెప్పింది నేనే. ఆమె భర్త అందుకు ఒప్పుకున్నాడు. ప్రత్యక్షంగా మిమ్మల్ని కోరితే అందుకు మీరు ఒప్పుకోరని ఈ మార్గాన్ని ఎన్నుకున్నాం. వర్షం రూపంలో ప్రకృతి, మీలో మగాడు... మా ప్లాను విజయవంతమయ్యేట్టు చేసాయి. మీరు తప్పుచేయలేదు. ఒక అభాగినిని అసరానికి ఆదుకున్నారు. అంతే" అతన్ని తన కౌగిలిలోకి తీసుకుంటూ అంది సుజాత.

●

# కంగారు పెట్టే కంగారూ కథ

ప్రకృతిలో మనకు ఎన్నో చిత్రవిచిత్రమైన జంతువులు గోచరిస్తుంటాయి. అలాంటి జంతువుల్లో ఈ కంగారూ కూడా ఒకటి.

మనదేశంలో వీటి ఉనికి లేకపోయినా ఆస్ట్రేలియాలో మాత్రం ఇవి గుంపులు గుంపులుగా అడవుల్లో సంచరిస్తుంటాయి.


చిత్రమైన ఈ జంతువుకు "కంగారూ" అనే పేరెలా వచ్చిందో తెల్సుకుంటే మరింత చిత్రంగా ఉంటుంది.

18వ శతాబ్దపు ప్రాంతంలో కెప్టెన్ జేమ్స్‌కుక్ అనే ఆంగ్లేయుడు ఆస్ట్రేలియాకు సందర్శనార్థం వెళ్ళినప్పుడు అక్కడ అకస్మికంగా అతనికి పొట్టలో మరో జంతువును పెట్టుకుని పరుగెడుతున్న వింత జంతువు కనిపించింది. అతనికా జంతువుని చూడ్డం అదే మొదటిసారి కావడంతో ఎంతో ఆశ్చర్యం చెంది ఉబలాటం కొద్దీ ఆ వింత జంతువు పేరు తెలుసుకుందామని అటుగా వస్తున్న అటవికుని ప్రశ్నించాడు.

పాపం ఆ అటవికునికి కూడా ఆ జంతువు పేరు తెలీదు. అందుకే తన బాషలో క్లుప్తంకా "కంగారూ" అనేసి వెళ్ళిపోయాడు. వాని భాషలో కంగారూ అనంటే "నాకు తెలీదు" అని అర్ధం. అయితే పాపం జేమ్స్‌కుక్ వాడు చెప్పేది నిజంగా ఆ జంతువు పేరే ననుకొని అపార్ధం చేసుకున్నాడు. ఇంకేముంది. అందరికీ ఆ జంతువు పేరు "కంగారూ" గానే ప్రచారం చేసి పెద్ద కంగారు (Confusion) పెట్టేశాడు.

అదండీ కంగారూ కథ!

అయితే ఈ కంగారుల్లోనూ చాలా రకాలున్నాయి. చిన్నవి కొన్ని పెద్దవికొన్నీ. కొన్నికొన్ని అశ్వాలంత పరిమాణంలో కూడా ఉంటాయి. వాటిల్లో రెండు వందల పౌన్లు తూగేవి కూడా అక్కడక్కడా కన్పిస్తాయి. ఎనిమిదడుగుల పొడవుతోనూ ఉండేవి కూడా ఉన్నాయి.




వీటికున్న నాలుగు కాళ్ళు ఇతర జంతువుల మాదిరి బలంగా లావుగా ఉన్నా నేలపైన సాఫీగా నడవలేవు. కాని సమర్ధవంతంగా దూకగలవు. ఒక్క దూకులో 5—12 అడుగుల దూరాన్ని అవలీలగా దాటేయగలవు. శత్రువు తరుముతున్నప్పుడు గానీ లేదా తీవ్రంగా ఆకలి పుట్టినప్పుడగానీ ఇవి ఒక్క గెంతులో 20—25 అడుగుల దూరం దూకేస్తూ వెళ్ళగలవు. ఇలా దూకేటపుడు "బాలెన్స్" తప్పకుండా వీటితోక చాలా సహాయపడుతుంది.

తల్లి కంగారూ చూడ్డానికి పెద్ద జంతువు గానే కనిపించినా ఇది గర్భం ధరించిన పిదప సుమారు అంగుళం నుంచి మూడు నాలుగు అంగుళాల ప్రమాణాల్లో ఉండే పిల్లల్నే కంటుంది. అది ప్రసవించే సమయానికి నిజానికి ఆ పిల్లలకి ఇంకా పూర్ణ రూపం రానేరాదు. ఆ బిడ్డకు కాళ్ళూ చేతులూ ఏర్పడేంత వరకూ తన పొట్టనానుకొని ఉన్న సంచిలోకి ఎక్కించుకొని కొన్నాళ్ళపాటు పొదుగుతుంది. అక్కడే ఉంచి పాలిస్తుంది. గడ్డిగ్రాసం అందిస్తూ పోషించుకుంటుంది. బిడ్డకి అన్ని అవయవాలు సక్రమంగా ఏర్పడి పిదపే తల్లి కంగారూ పిల్లని వదిలి పెడుతుంది. అలా వదిలాక ఇక ఆ పిల్ల కంగారూతో తల్లి కంగారూ సంబంధం తెగిపోయినట్లే. ఎవరి దార్లు అవి చూసుకుంటూ వెళ్ళిపోతాయి.

ఆస్ట్రేలియాని దర్శించినప్పుదు అక్కడి పచ్చిక మైదానాల్లో ఎన్నోవేల సంఖ్యలో తిరుగాడుతూ ఉండే కంగారూలని చూడవచ్చు. అన్ని చోట్లా అడవుల్ని నరివేస్తుండడంతో మరి కొన్నాళ్ళకు వీటి సంఖ్య తగ్గుముఖం చూపే అవకాశం లేకపోలేదు.

— భో శ్రీ: